# ప్రేమ రహస్యం

— బి. శివరామరెడ్డి

"ఊఁ వచ్చి పెట్టండి"

"అబ్బ, రమ్మంటుంటే"

"టైమవుతుంది, త్వరగా రండి"

"ఊఁహూఁ! యింకా..."

"ఇంకా స్త..."

"ఆఁ... అలా !"

"అదిగో, మళ్ళీ..."

"ఛీ పోండి, మీరు మరీను"

"అలా గట్టిగవుతే నెప్పి పెట్టదూ?"

"ఓహోహో ! మీ చిలిపిపనులు మా నేరు కాదు."

"అవుఁ! అలాగే పైకెత్తి పెట్టండి'

"ఆఁ సరిపోయింది"

"అయ్యో. యింతకష్టపడి, మళ్ళీ తీసేసేరేమండీ? సరిగా కుదరలేదా?"

"మీరెప్పుడూ యింతే త్వరగా తెమల్చరు"

"ఓ లాగితే బాధకదూ ?

"మీరూ అడదై పుడితే తెల్సేది"

"ఓహోహో ఎంత బావుంది ?"

"అబ్బబ్బ ఎంతకీ తెమిల్చారుగాదు జడలో పూలు తురమడం; మొత్తానికి మగజాతి అనిపించారు. ఇంక నైనా తొందరగా పదండి, సినీమాకు టైమవుతుంది !!" *

రచయితలకు:– వీలయినంత చిన్నవిగా వుండాలి మీరచనలు. కథలు, కవితలే కాక తదితర ప్రక్రియలకు విపంచి ప్రోత్సాహమిస్తుంది. ప్రతి నెలా 10వ తేదిలోగా రచనలు మాకు చేరాలి. త్రిప్పి పంపగోరేవారు తగిన స్టాంపులు జతపర్చాలి. —సం॥

విఖ్యాత నవలారచయిత్రి శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మగారి

## ఇష్టాగోష్ఠి

(పాఠకుల వుత్తరాలకు సమాధానాలు)

వచ్చేనంచికనుండి ప్రారంభిస్తున్నామని తెలియజేయడానికి ఆనందిస్తూన్నాము. మీ వుత్తరాలు ఈ చిరునామాకు రాయండి.

శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ
C/o విపంచి
సచిత్ర మాస పత్రిక
ఆల్ కట్స్ గార్డెన్స్-రాజమండ్రి-2.

కథకులకు —

విపంచిలో ప్రచురణకు స్వీకరించిన కథలకు యథోచిత పారితోషిక ముంటుంది.

కథలు వీలయినంత చిన్నవిగా వుండాలి.